## విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.24-07-2026న శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు

***

1/14- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ 36వ డివిజన్ లోని జింఖానా గ్రౌండ్స్‌లో ఉన్న సర్ విజ్జీ స్విమ్మింగ్ పూల్ ప్రజలచే విస్తృతంగా వినియోగించబడుతోంది. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా నేరుగా ఎండ తాకిడి ఉండడం వల్ల ఈత శిక్షణ పొందుతున్న వారు, క్రీడాకారులు మరియు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా నీటి ఆవిరి నష్టం అధికంగా ఉండటం, క్లోరిన్ త్వరగా తగ్గిపోవడం, పంపులు మరియు మోటార్లపై అధిక భారం పడటం వలన నిర్వహణ వ్యయం కూడా పెరుగుతోంది.

ఈ నేపథ్యంలో స్విమ్మింగ్ అసోసియేషన్, NTR జిల్లా వారి విజ్ఞప్తి మేరకు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ స్విమ్మింగ్ పూల్‌ను G.I. ప్రొఫైల్ రూఫ్ నిర్మించి అన్ని కాలాల్లో వినియోగించుకునే ఆధునిక సదుపాయంగా అభివృద్ధి చేయవలసినదిగా గౌ॥ జిల్లా కలెక్టర్ వారిని కోరియున్నారు.

సదరు పనికి సంబంధించి 2025–26 SOR ప్రకారం అంచనా వ్యయం రూ.243.80 లక్షలుగా రూపొందించబడిన మొత్తమును జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, NTR జిల్లా వారి ప్రొసీడింగ్స్ Rc.Admin8/234/2026, తేదీ: 16-07-2026 ద్వారా రూ.243.80 లక్షల పరిపాలనా అనుమతి మంజూరు చేయబడింది. నిధుల సమీకరణ క్రింది విధంగా నిర్ణయించబడింది:

| నిధుల మూలం | మొత్తం (రూ. లక్షలు) |
|---|---|
| DMFT నిధులు | రూ.150.00 లక్షలు |
| MP LADS నిధులు | రూ.50.00 లక్షలు |
| జనరల్ ఫండ్స్ | రూ.43.80 లక్షలు |
| **మొత్తము** | **రూ.243.80 లక్షలు** |

కావున, గాంధీనగర్ 36వ డివిజన్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో గల సర్ విజ్జీ స్విమ్మింగ్ పూల్‌కు G.I. ప్రొఫైల్ రూఫ్ నిర్మాణ పనిని మొత్తం రూ.243.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టుటకు, అందులో DMFT నిధుల నుండి రూ.150.00 లక్షలు, MPLADS నిధుల నుండి రూ.50.00 లక్షలు మంజూరు అయి ఉన్నందున విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి రూ.43.80 లక్షలు మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారి ఆమోదం కోరడమైనది.
(ఆర్.సి.ఇ11-107851/2026)

2/15- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 41 వ డివిజన్‌లోని వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డుకు BT రోడ్ హాట్ మిక్స్ ప్రాసెస్ మరియు పేవర్ బ్లాక్‌లను ఏర్పాటు చేయటకు రూ.305.00 లక్షలతో అంచనాలు తయారు చేయగా 15వ ఫైనాన్సు ఎయిర్ క్వాలిటీ గ్రాంట్ 2022-23 (1st& 2nd ఇన్స్టాల్మెంట్) గ్రాంట్ నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ భాగం కన్స్ట్రక్షన్ ప్రైవేటు లిమిటెడ్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ ఫైల్ నెం.ఆర్.సి.ఇ6-116233/2023 ద్వారా ది.13.12.2023 న వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది.

G.O. MS.No.196, Dt.23.09.2022 of Finance (FMU-WR.I) ప్రకారం GST 12% నుండి 18% మారుస్తూ ప్రభుత్వం ఆదేశములు ఇవ్వటం జరిగినది. 18% GST మార్పు వలన, టెండర్ ఎక్సెస్ 4.48% వలన, సినరేజ్ చార్జెస్ (DMA) అధికం అగుట వలన మరియు పెరిగిన/తగ్గిన పని విలువ కలిసి మొత్తము రూ. 352.50 లక్షలుగా వచ్చుచున్నది. అందువలన పైన తెలిపిన G.O. ను అనుసరించి పని జరుగుచున్న సమయంలో వర్కింగ్ ఎస్టిమేట్ అంచనా మొత్తము రూ.352.50 లక్షలకు గాను అదనముగా వచ్చిన రూ.47.50 లక్షలు అయినది. పని పూర్తి చేసిన పిదప తయారు చేసిన తుది అంచనాల ప్రకారం

| Sl.No. | Name of the Work | Original Estimated cost sanctioned sanctioned as per 15th Finance Commission Grants. (Amount in Lakhs) | Revised Work Slip (Amount in Lakhs) | Balance Amount Required from VMC General Funds (Amount in Lakhs) |
|---|---|---|---|---|
| 1 | Providing BT with Hot mix process and paver blocks to Venkateswara Foundry road in 41st division. | 305.00 | 352.50 | 47.50 |

మరియు ఈ పనికి మొత్తమునకు బిల్లు చెల్లించుటకు గాను కావలసిన అధిక మొత్తము రూ. 47.50 లక్షలు గవర్నమెంట్ వారిని 15th ఫైనాన్సు కమిషన్ నిధులు లేదా ఏదైనా గవర్నమెంట్ నిధులు ద్వారా సమకూర్చవలసినదిగా కోరగా CDMA, GoAP లేఖ సంఖ్య **Lr.Roc.No.2106494/2021/ADP-B3, dated.11.07.2026** ద్వారా విజయవాడ నగర పాలక సంస్థ నిధుల నుండి సమకూర్చుకోవలసినదిగా ఆర్డర్ జారీ చేసినారు.

కావున సదరు పనిలో GST 12% నుండి 18% మార్పు వలన, టెండర్ ఎక్సెస్ 4.48% వలన, సినరేజ్ చార్జెస్ (DMA) అధికం అగుట వలన మరియు పెరిగిన/తగ్గిన పని విలువ కలిపి అధికం అగుట వలన వచ్చిన అదనపు మొత్తము రూ. 47.50 లక్షలను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి అమోదము కోరడమైనది. (RC.E6-116233/2023)

24/7/26

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు,
,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె. ప్రభుదాసు, బి.ఎ.,
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 24-07-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.24-07-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
24/7/26
సెక్రటరీ i/c.,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.24-07-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 14 | ఆమోదించడమైనది. |
| 2 / 15 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

24/7/26
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.